క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి సహకరించాలి


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

శంకర్‌పల్లి: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ నిధులు రూ. 3 లక్షలతో బుధవారం గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తున్నానని తెలిపారు. పారిశుద్ధ్యం పట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం


ప్రిన్సిపల్ రమాదేవి

మొయినాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీ 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ.. 5వ తరగతిలో చేరేందుకు ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 2023- 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు జ్జి ఇర్బిజట్బ్,ఛి జజగవర్నమెంట్ ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే అప్లికేషన్లు సమర్పించాలని కోరారు.

ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు


ఫెర్టిలైజర్ షాపులో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ రాగమ్మ

మొయినాబాద్: ఫెర్టిలైజర్ షాపుల్లో ఎరువులకు సంబంధించిన స్టాక్ రికార్డులను సరిగా నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి రాగమ్మ అన్నారు. మండల కేంద్రంలోని షాపుల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎరువులు విక్రయించినప్పుడు వెంటనే స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదే విధంగా రైతుల ఆధార్ నంబర్‌ను ఈ పాస్ మిషన్‌లో నమోదు చేయాలన్నారు. స్టాకులో ఈ పాస్ మిషన్‌కు, స్టాక్ రిజిస్టర్‌కు తేడా రావొద్దని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నిబంధనలు పాటించిన డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శబరికి తరలిన అయ్యప్పస్వాములు


కొందుర్గులో పూజలు నిర్వహిస్తున్న అయ్యప్పలు

కొందుర్గు: అయ్యప్ప మాలధారులు బుధవారం శబరిమలకు తరలివెళ్లారు. గురుస్వామి కారుకొండ సుధాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టి శబరిమలకు పంపించారు. ఈ సందర్భంగా కొందుర్గు లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరారు. అంతకుముందు శేరీల మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు.

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్ రూరల్: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా కొద్ది రోజుల క్రితమే సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చౌలపల్లి మరోసారి ముఖ్యమంత్రిని కలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రతాప్‌రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలని కోరిన విషయం తెలిసిందే.


ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


విజేతలుగా నిలిచిన వారితో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

అలరించిన రంగవల్లులు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ హైదరాబాద్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందమైన రంగవల్లులు వేసి ఆకట్టుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి సంస్థ తరఫున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవిందసింగ్, ఉపాధ్యాయులు నర్సింహులు, దేవిడ్‌రెడ్డి, మల్లికార్జున్, సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరి, హోప్ సభ్యులు విజయ్, ప్రదీప్, షఫీ, కరుణాకర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.
– షాబాద్

ఎంపీడీఓ భవనాన్ని పూర్తిచేస్తాం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

నందిగామ: అసంపూర్తిగా నిలిచిన ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి పూర్తిచేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎంపీపీ ప్రియాంకతో కలిసి బుధవారం నందిగామలో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని మండిపడ్డారు. నూతన భవనాన్ని త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని నర్సప్పగూడ నుంచి నందిగామ వరకు అదే విధంగా వీర్లపల్లి నుంచి నందిగామ వరకు డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఎంపీటీసీలు కృష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ యాదవ్, నాయకులు బాల్‌రెడ్డి, కృష్ణయ్య, సురేందర్ తదితరులు ఉన్నారు.

క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి..

కొందుర్గు: ఉమ్మడి కొందుర్గు మండలం క్రీడలకు అడ్డాగా నిలిచిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్–4 క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కొందుర్గులో క్రీడా మైదానం ఏర్పాటుకోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. క్రీడల నిర్వహణకు దాతలు సహకరించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, వివిధ పార్టీల నాయకులు యాదయ్య, గోపాల్, రామకృష్ణ, ప్రవీన్, నరేందర్, మహేందర్, గోవర్ధన్ గౌడ్, మానయ్య, శ్రీను, యాదయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి

షాద్‌నగర్ రూరల్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వసతులు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 317 జీఓతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. 317 జీఓతో నష్ట పోయిన ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేయాలనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎయూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకటయ్య, నర్సింలు, నాయకులు కృష్ణయ్య, నర్సింలు, శేఖర్‌గౌడ్, బాలకృష్ణ, చంద్రశేఖర్, బాలయ్య, శ్రీనివాస్, అరుణ, సమత, వెంకటేశ్వర్లుగౌడ్, శివరాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ అయోధ్య అక్షితలు


హిమాయత్‌నగర్‌లో అయోధ్య అక్షితలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

మొయినాబాద్‌రూరల్: అయోధ్య శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికి అక్షితల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకులు జెల్లల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరాముడి అక్షితలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాబాద్ గిరి కుటుంబ సభ్యులకు అక్షితలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజు, సురేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

దైవాలగూడలో ప్రత్యేక పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అర్చకుడు వేణుపంతులు అన్నారు. దైవాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు చెబుతున్న వ్యాపారులు

షాద్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. శంకర్‌ను కలిసిన వారిలో మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి పెంటయ్య, సభ్యులు జగదీశ్, చెన్నారెడ్డి, కొట్ర శ్రీధర్, గోపీనాథ్, ప్రవీణ్, మల్లేశ్, వెంకటేష్, సంజీవయ్య, సాయిశ్వర్‌రెడ్డి, నవీన్, త్రినాథ్, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథాను నిర్మూలిద్దాం


అజీజ్‌నగర్‌లో నీటి పొదుపుపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వాటర్ ఎయిడ్ సంస్థ ప్రతినిధులు

- వాటర్ ఎయిడ్ సంస్థ సిటీ కోఆర్డినేటర్ హరిప్రసాద్
- అజీజ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ

మొయినాబాద్ రూరల్: గ్రామాల్లో ప్రజలు నీటిని వృథా చేయకుండా కాపాడుకున్నప్పుడే నీటి సమస్య తలెత్తదని వాటర్ ఎయిడ్ సంస్థ సిటీ కోఆర్డినేటర్ హరిప్రసాద్ అన్నారు. 'నీటి వృథాను అరికడదాం, తాగునీటి సమస్యను నిర్మూలిద్దాం' అనే నినాదంతో బుధవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. చుక్క నీటిని కూడా వృథా చేయొద్దని కోరారు. అజీజ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.7 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషిచేస్తున్నామని స్పష్టంచేశారు. అజీజ్‌నగర్‌లో టాయిలెట్స్, హ్యాండ్ వాష్ నల్లాలు ఏర్పాటు చేయించామన్నారు. ఇళ్లల్లో నీటి వృథాను పూర్తిగా అరికట్టాలని, ఈ మేరకు అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వాటర్‌మన్ రత్నం, అంజయ్య, ప్రవీణ్‌కుమార్, రవికుమార్, సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మనాయక్, ఉపాధ్యాయులు బాలస్వామిరెడ్డి, రాంచందర్, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు, వాటర్ ఎయిడ్ సంస్థ బృందం వాహిద్, సాయి, చందు, గౌసియా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సమస్యను పరిష్కరించండి

- ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నేతల డిమాండ్
- చేవెళ్ల ఆర్డీఓకు వినతిపత్రం అందజేత


ఆర్డీఓ సాయిరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు

చేవెళ్ల: ఆధార్ అప్‌డేట్, కేవైసీ కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు ఆర్డీఓను కోరారు. బుధవారం చేవెళ్లలోని కార్యాలయంలో ఆర్డీఓ సాయిరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రంలో ఒకే ఆధార్ సెంటర్ ఉండటంతో ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పట్టించుకునే వారే లేకపోవడంతో కేంద్రం వద్ద జాగారం చేయాల్సిన దుస్థితి నెలకొంటోందని వివరించారు. ప్రజల సౌకర్యార్థం చేవెళ్లలో నాలుగు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకానికి ఆధార్ తప్పనిసరి కావడంతో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని సూచించారు. ఆర్డీఓను కలిసిన వారిలో సంఘం నాయకులు ఎం.శ్రీనివాస్, ఖానాపురం రాజేశ్, తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణకే షీటీంలు


మొయినాబాద్ మండలం శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

- షీ టీం ఏఎస్సై పద్మ
- శ్రీరాంనగర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

మొయినాబాద్: మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని చేవెళ్ల షీ టీం ఏఎస్సై పద్మ అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల భద్రత కోసమే ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు. అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా.. ఈవ్‌టీజింగ్ చేసినా వెంటనే 100కు డయల్‌చేసి షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు. ఆర్థిక, సామాజిక నేరాలపైన ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని.. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ నంబర్లు అడిగితే చెప్పకూడదని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వద్దన్నారు. విద్యార్థి దశ నుంచే ఇలాంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్‌జీ, ఉమాదేవి, అలివేలు, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, షీ టీం బృందం సభ్యులు మల్లేశ్, రవీందర్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో అడ్మిషన్లు

చేవెళ్ల: గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మియాపూర్ ప్రిన్సిపల్ బి.నర్సింహ్మా విద్యార్థులకు సూచించారు. చేవెళ్లలో కొనసాగుతున్న మియాపూర్ బ్రాంచ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం ఐదో తరగతిలో ప్రవేశాలకు గానూ దరఖాస్తు గడువును ఈనెల 20 తేదీ వరకు పొడిగించారని చెప్పారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుని, ఫిబ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 300ల బీసీ వెల్ఫేర్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో 6, 7, 8 తరగతుల్లోని ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 8నుంచి ఫిబ్రవరి 15వరకు అవకాశం ఉందన్నారు. వీరికి మార్చి 3న ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తారని వివరించారు.

పంచాయతీ భవనం ప్రారంభం

షాబాద్: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్ధార్‌నగర్ సర్పంచ్ మునగపాటి స్వరూప అన్నారు. రూ.50 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పల్లెప్రగతి ద్వారా చేపట్టిన పనులతో గ్రామ రూపురేఖలు మారాయన్నారు. వైకుంఠధామం, క్రీడాప్రాంగణాన్ని అందుబాటులోకి తెచ్చామని స్పష్టంచేశారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనిత, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇందిర, వార్డు సభ్యులు నర్సింహులు, కృష్ణ, గణేశ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



సర్ధార్‌నగర్ పంచాయతీ నూతన భవనం వద్ద సర్పంచ్, ప్రజాప్రతినిధులు, స్థానికులు

క్యాలెండర్ ఆవిష్కరణ


కాల్యెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు


మొయినాబాద్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలలను వేధిస్తున్న స్కావెంజర్ల నియామకంపై నూతన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గణపురం సురధీర్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్లను కేజీబీవీ, కందవాడ, మల్కాపూర్, అంతారం, కౌకుంట్ల తదితర పాఠశాలలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా కోశాధికారి దూత కృష్ణ, మండల అధ్యక్షకార్యదర్శులు రాశేఖర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మోహన్, రమణారెడ్డి, లక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మొయినాబాద్ రూరల్: విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, ఉపాధ్యక్షులు సతీష్, సులోచన, జిల్లా కార్యదర్శులు భీమయ్య, సువర్ణ, దౌలత్‌సుల్తానా, రాధిక, ప్రధాన, మంజుల పాల్గొన్నారు.